నోటీస్ ఇచ్చిన తరువాతే చర్యలు తీసుకోవాలి : ప్రధాన ఎన్నికల అధికారి

బిఎల్ఓలు గృహ సందర్శన చేసి ఓటర్ వివరాలు సక్రమంగా సేకరించాలి - ఈ ఆర్ ఓల పర్యవేక్షణ ఉండాలి : జెసి డికే బాలాజీ

విశాలాంధ్ర - తిరుపతి : రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ముఖేష్ కుమార్ మీనా అమరావతి నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటరు జాబితాలో మార్పులు చేర్పులపై, పెండింగ్ ఎన్నికల అంశాలు, నూతన ఓటర్ల నమోదు, గూడు లేని హెూం లెస్ ఓటర్లను, వల్నరబుల్ కమ్యూనిటీ ఓటర్ల నమోదు తదితర అంశాలపై సమీక్షించి రానున్న సార్వత్రిక ఎన్నికల లో అనుసరించాల్సిన విధి విధానాలపై దిశా నిర్దేశం చేయగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నుండి జేసీ డి కే బాలాజీ, కలెక్టరేట్ నుండి డిఆర్ఓ సంబంధిత ఈ ఆర్ ఓలు అధికారులు హాజరయ్యారు.శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కలెక్టర్లు మరియు జిల్లా ఎన్నికల అధికారులతో, సంబంధిత ఈ ఆర్ ఓ లు, ఏఈఆర్ఓ లు, మునిసిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ సుమోటో గా ఓటర్లను తొలగించ రాదని, నోటీస్ ఇచ్చిన తర్వాత సరిచూసుకుని మాత్రమే తదుపరి చర్యలు తీసుకోవాలని, నూతన ఓటర్ల నమోదు, గూడు లేని హెూం లెస్ ఓటర్లను, వల్నరబుల్ కమ్యూనిటీ ఓటర్ల నమోదు జరగాలని సూచించారు. బిఎల్ఓ లు గృహ సందర్శన చేసి జెండర్, ఈపి నిష్పత్తి వివరాలు సక్రమంగా సేకరణ జరగాలని ఈఆర్ఓలు పర్యవేక్షించాలని అన్నారు. ఓటర్ల చేరికలు 4 శాతం అంతకన్నా ఎక్కువ ఉంటే వాటిని, ఓటరు జాబితా నుండి తొలగింపు వంటివి 2 శాతం అంతకంటే ఎక్కువ ఉంటే జాగ్రత్తగా ఈ ఆర్ ఓ లు పరిశీలించాలని అన్నారు. నోటీస్ సంబంధిత ఓటరుకు ముందు పంపకుండా ఎంక్వైరీ చేపట్టరాదని సూచించారు.

ఒకే ఇంటి నంబర్ మీద అడ్రస్ లో 10 మంది కన్నా ఎక్కువ ఓటర్లు నమోదు ఉంటే గృహ సందర్శనలో వెరిఫై చేయాలని అన్నారు. లింగ నిష్పత్తి 1020 మించి ఉన్న వాటిని జాగ్రత్తగా పరిశీలించాలని ఈ ఆర్ ఓ లు జాగ్రత్తగా పర్యవేక్షించాలని తెలిపారు. పెండింగ్ క్లైమ్స్, అబ్జెక్షన్స్ పై దృష్టి సారించి పరిష్కరించే దిశలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సిఈఓ గారి విసి అనంతరం జెసి సంబంధిత అధికారులతో సమీక్ష చేస్తూ ఇప్పుడు ఎస్ ఎస్ ఆర్ 2024 ప్రి రివిజన్ ప్రాసెస్ ప్రారంభం అయిందని దీనిపై బి ఎల్ ఓ లు వారి పరిధిలోని గృహ సందర్శన చేసి ఓటర్ల వివరాలు సక్రమంగా సేకరణ చేయాలని సూచించారు. బిఎల్ఓ లు గృహ సందర్శన చేసినప్పుడు జెండర్,ఈపి నిష్పత్తి వివరాలు, 10 మంది కన్నా ఎక్కువ మంది ఓటర్లు ఒకే అడ్రస్ లో ఉన్నవాటిని వెరిఫై చేయాలని, సక్రమంగా వివరాల సేకరణ జరగాలని ఈఆర్ఓ లు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని అన్నారు. ఈపీ నిష్పత్తి జిల్లాలో 714 ఉండాలని వివరాలను సక్రమంగా సేకరించాలని సూచించారు.5జనవరి 2023 నాటికి ప్రచురించ బడిన ఓటర్ల తుది జాబితా మేరకు జిల్లాలో 53585 మంది యువ ఓటర్లు ఉన్నారని ఉన్న సమాచారం మేరకు18 సం. లు నిండిన యువతను అందరినీ ఓటరు గా నమోదుకు, విభిన్న ప్రతిభా వంతులైన ఓటర్ల నమోదుకు, ట్రాన్స్ జెండర్లను నమోదుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గూడులేని, వసతిలేని ఓటర్ల వివ రాలు సేకరించి వారిని కూడా నమోదు చేయాలని సూచించారు. లింగ నిష్పత్తి 1039 గా ఉన్న నేపథ్యంలో వివరాలు గృహ సందర్శనలో సక్రమంగా తెలుసుకుని అప్డేట్ చేయాలని అన్నారు. క్లైమ్స్ మరియు అబ్జెక్షన్స్ లను నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. సుమోటో గా ఓటర్లను తొలగించ రాదని, నోటీస్ ఇచ్చిన తర్వాత సరిచూసుకుని మాత్రమే తదుపరి చర్యలు తీసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ఓ లు కనక నరస రెడ్డి, శ్రీనివాసులు, కిరణ్ కుమార్, రామారావు, ఏఈఆర్ఓ లు, ఎన్నికల సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్రా

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల శ్రీవారిని శుక్రవారం ఉదయం సుప్రీం కోర్టుజడ్జి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, ఏపీ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎ.వి శేషసాయి కుటుంబ సమేతంగా అభిషేక సేవలో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వీరికి టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, టీటీడీ ఈఓ ఏ.వి ధర్మారెడ్డి స్వాగతం పలుకగా సుప్రీంకోర్టు జడ్జి,ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి దంపతులు ముందుగా ధ్వజస్తంభంకు మొక్కులు చెల్లించుకుని శ్రీవారిని దర్శించుకున్నారు.దర్శన అనం తరం రంగనాయక మండపంలో వేద పండితులు వారికి ఆశీర్వచనం పలుకగా టీటీడీ చైర్మన్, ఈఓ తీర్థ ప్రసాదాలు అందజేశారు. దర్శన అనంతరం వారు తిరుమల నుండి రేణిగుంట విమానాశ్రయం చేరుకుని విజయవాడకు తిరుగు ప్రయాణమయ్యారు.ఈ కార్యక్రమంలో వీరి వెంట పోర్ట్ఫోలియో జడ్జి చిత్తూరు రవినాథ్ కిలారి, జిల్లా జడ్జి జస్టిస్ భీమా రావు, జస్టిస్ ఎం. గురునాథ్ చీఫ్ ప్రోటోకాల్ ఆఫీసర్ కం మూడవ అదనపు జిల్లా జడ్జి, కోర్టు ప్రోటోకాల్ సూపరింటెండెంట్ ధనంజయ నాయుడు తదితరులు ఉన్నారు.

స్కిల్ హబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : నిరుద్యోగ యువత నైపుణ్యాలను పెంపొందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నియోజకవర్గ స్థాయిలో ఒక స్కిల్ హబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు తెలిపారు. గూడూరు రెండవ పట్టణ పరిధిలోని ఐటిఐ కళాశాలలో శుక్రవారం ఎమ్మెల్యే వరప్రసాదరావు చేతుల మీదగా స్కిల్ హబ్ ప్రారంభించారు.మినీ జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తో యువతలోని నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు హబ్ లు ఏర్పాటు చేసినట్లుం తెలిపారు. ఈ క్రమంలో గూడూరు పట్టణంలో ఏర్పాటు చేసిన హద్దులు టైలరింగ్ ఎలక్ట్రిషన్, ప్లంబర్, బ్యూటీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలకు సంబంధించి అభ్యర్థులకు శిక్షణ ఇస్తారన్నారు. కావున అర్హత ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు జ్యోతి శ్యామ్మోహన్ వెంకటరమణ శ్రీరాములు శ్రీనివాసులు వెంకటేశ్వర్లు గణేష్. కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం దేవలంపేట శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామికి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయంలో ఉదయం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకం నిర్వహించి అర్చనలు ,పూజలు జరిపి నైవేద్యం సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్‌శర్మపూజా కార్యక్రమాలు నిర్వహించారు .అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

కేత్రీకేలో ప్రభాస్ అభిమానుల కోలాహలం

విశాలాంధ్ర - గూడూరు : సినిమా థియేటర్ ఫ్యాన్స్ తెలుగు సినిమా హీరో ప్రభాస్ నటించిన ఆది పురుష్ సినిమా రిలీజ్ సందర్భంగా శుక్రవారం గూడూరు పట్టణంలోని సినీ థియేటర్ వద్ద ప్రభాస్ ఫ్యాన్స్ సందడి చేశారు. సినిమా విడుదల సందర్భంగా థియేటర్లో ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ప్రబాస్ పోస్టర్‌కు పాలాభిషేకం చేశారు. బారీ బాణా సంచా పేల్చారు. సప మాన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు యోగి మీడియాతో మాట్లాడుతూ నేటితరం వారికి రామాయణ కాలంలో జరిగిన సంఘటనలు తెలియజేసేందుకు సుమారు 500 కోట్ల రూపాయలు వ్యయంతో నూతన టెక్నాలజీతో నిర్మించిన 3డీ ఆదిపురుష్ సినిమాలో అభిమాన హీరో ప్రభాస్ శ్రీరాముని పాత్రలో అద్భుతంగా నటించారని తెలిపారు. సినిమా అద్భుతంగా తీర్చిదిద్దారని తెలిపారు. సినిమాలో అన్ని పాత్రలు బాగా ఉన్నాయన్నారు. నేటితరం యువత ఈ సినిమాని విశేషంగా ఆదరిస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సినిమా ఘన విజయం సాధించి గతంలో అన్ని రికార్డులను తిరగ రాస్తుందని తెలిపారు. ఆయన వెంట ప్రభాస్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం మతు కువారిపల్లి సచివాలయాన్ని శుక్రవారం ఎంపీడీవో సుగుణమ్మ తనిఖీ చేశారు. సచివాలయంలో సిబ్బంది వాలంటీర్లు సమావేశం నిర్వహించి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామస్థాయిలో నెలకొన్న మౌలిక సమస్య లను సత్వరమే పరిష్కరించాలని పౌర సేవలను సకాలంలో అందించాలని అన్నారు అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ సమావేశంలో సర్పంచ్ గిరిధర్ రెడ్డి , కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్త కదిరేష్ మృతికి సంతాపం తెలిపిన చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం మున్సిపాలిటీ పరిధి లోని బాబు నగర్ కు చెందిన దళిత తెదేపా కార్యకర్త కదిరేష్ హార్ట్ ఎటాకతో మృతిచెందారు. బాబు నగర్‌లో మృతుడి నివాసం వద్ద పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. వారికి ధైర్యం చెప్పి మీకు అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు. పార్టీ కార్యకర్త మృతుడు కదిరేష్ నిరుపేద కుటుంబానికి రెండు లక్షల పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ఫోరం లక్ష్యం

యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు దేగా రవి రాఘవేంద్ర

విశాలాంధ్ర - గూడూరు : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఆల్ ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారీస్ వెల్ఫేర్ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు దేగా రవి రాఘవేంద్ర అన్నారు. యునైటెడ్ ఫోరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను చూసి రాష్ట్ర వ్యాప్తంగా అగ్రవర్ణ కులాలకు చెందిన వారు సైతం యునైటెడ్ ఫోరంలో సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వస్తున్నారనితెలిపారు. శుక్రవారం తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని యునైటెడ్ ఫోరం కార్యాలయంలో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు.గూడూరు పట్టణంలోని ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ యునైటెడ్ ఫోరం కార్యాలయంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. కమిటీ అయిన వారిని సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షుడు దేగా రవి రాఘవేంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్ద మశీదువీధిలోని ఆ ఫోరం కార్యాలయంలో ఏర్పాటుచేసిన వీలేకరుల సమావేశంలో మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల వారి సమస్యల పరిష్కారానికి యునైటెడ్ ఫోరం అహర్నిశలు పనిచేస్తుందన్నారు. అదేవిధంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం వ్యవస్థాపకుడు దేగ రవి రాఘవేంద్ర ఫోరం సభ్యులు అమర్నాథ్ గోపాల్, సుభాష్ చంద్రబోస్, అయ్యప్ప, మణి దితరులు పాల్గొన్నారు.

మట్టి అనుమతులకు వెలితే ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారయ్యా

విశాలాంధ్ర -బాలాయపల్లి : లోతట్టులో ఉన్న ఇళ్ల కు మట్టి తోలుకునేందుకు అనుమతుల కోసం వెళితే ఒకరిపై ఒకరు చెప్పి తిప్పుకుంటున్నారయ్యా అంటూ పలువురు ప్రజలు వెంకటగిరి సమన్వయ కర్త నేదురుమల్లిరామ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.శుక్రవారం మండలంలోని సుబ్రహ్మణ్యం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి నవరత్నాలసంక్షేమపథకాలకరపత్రాలను పంపిణీ చేశారు.తేజస్విని అనే విద్యార్థిని మాట్లాడుతూ గౌడన్నల సంక్షేమంగురించిపట్టించుకోవాలని కోరారు.ఫీజు రియంబర్స్ మెంట్ నగదు రాలేదని వచ్చేలా చూడాలని కోరారు.పక్క గృహాలు మంజూరు చేయాలని షుమారు 60 మంది కోరారు.ఆయా శాఖల అధికారులను పిలిచి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడూరు బాస్కర్ రెడ్డి,ఎఎంసి చైర్మన్ సింగంశెట్టి బాస్కర్ రావు,జయంపు సొసైటీ అధ్యక్షుడు వెందోటి కార్తిక్ రెడ్డి,ఉప ఎంపీపీ బట్టేపాటి మురళి మోహన్ రెడ్డి,సర్పంచ్ మల్లెమాల గోపి కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీట్ మెడికల్ ర్యాంకులతో తిరుపతి యన్‌ఆర్‌ఐ విజయభేరి

విశాలాంధ్ర - తిరుపతి: నీట్ - 2023 జాతీయ స్థాయి పరీక్షలో యన్ ఆర్ ఐ అకాడమీ తిరుపతి శాఖ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. చిన్నయ్య గారి శ్రీధర్ రెడ్డి 720 మార్కులకు గాను 631 మార్కులు,పి.భవ్య శ్రీ 720 మార్కులకు గాను 620 మార్కులు యల్ మేదా 720 మార్కులకు గాను 611 మార్కులు,జె.సాయి కల్యాని 720 మార్కులకు గాను 552 మార్కులు,600 కు పైగా ముగ్గురికి,500 నుండి 600 మధ్య 20 మంది విద్యార్థులు అర్హతా సాధించారు. యన్ ఆర్ ఐ అకాడమీ తిరుపతి శాఖ నుండి 110 మంది విద్యార్థులు నీట్ పరీక్ష వ్రాయగా ఓపేన్ మరియు రిజర్వేషన్ కేటగిరి నుంచి దాదాపు 40 మంది విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించారు.ఈ ఫలితాలు సాదించిన విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు,తోడ్పడిన తల్లిదండ్రులకు,అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి కృతజ్ఞతలు.

83 మంది విఆర్వోలు బదిలీలు

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో 83 మంది గ్రేడ్ వన్ వీఆర్వోల బదిలీ చేస్తూ శుక్రవారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు ఉత్తర్వులు చేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వీఆర్వోల బదిలీ ప్రక్రియ కొనసాగింది. గత రెండు రోజులుగా జిల్లా అధికారులు ఈ బదిలీలపై తీవ్ర కసరత్తు చేశారు. శుక్రవారం నాటికి ఈ ప్రక్రియ కొలిక్కి రావడంతో అధికారులు వీఆర్వోలబదిలీల ఉత్తర్వులు జారీ చేశారు.

కిరణ్మయికి బీమా పరిహారం అందేలా చూస్తా

విశాలాంధ్ర-కోట : కోట మండలం తిన్నెలపూడి పంచాయతీ లక్ష్మక్క కండ్రిగ గ్రామానికి చెందిన వరాల కిరణ్మయి గత ఏడాది రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులును కోల్పోయింది అయితే ప్రభుత్వం నుండి రావాల్సిన వైయస్సార్ బీమాక్లెయిమ్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తిరస్కరణకు గురికావడంతో ఎంపీడీవోకి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.దీనిపై కిరణ్మయికి జరిగిన అన్యాయంపై వార్తా కథనాలు రావడంతో గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ స్పందించి శుక్రవారం బాధితురాలి గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అతి త్వరలోనే భీమా క్లెయిమ్ అందేలా డిఎల్డివోతో మాట్లాడానని ఇన్సూరెన్స్ కంపెనీ నిర్వాహకులు తప్పిదంతో పాటు వెల్ఫేర్ అసిస్టెంట్ సకాలంలో స్పందించి ఉంటే ప్రాథమికదశలోనే పరిహారం దక్కేది అన్నారు. ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా చూడాలని విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని సిబ్బందిని హెచ్చరించారు. తల్లిదండ్రులను కోల్పోయిన కిరణ్మయికి 10000 రూపాయలు ఆర్థిక సాయంతో పాటు ఆమెకు చదువుకి అయ్యే ఖర్చు తానే భరిస్తానని అలాగే మంచి ఉద్యోగం ఇప్పిసానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో భవాని,ఐకెపి ఎపిఎం రత్నయ్య, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

నంజంపేటలో జగనన్న ఆణిముత్యాల పంపిణీ

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం నంజంపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2022-23 విద్య సంవత్సరానికి సంబందించ్చిన పదివ తరగతిలో ప్రథమ స్థానం పొందిన అఫీఫా , ద్వితీయ స్థానం పొందిన హరిత, తృతీయ స్థానం పొందిన గిరిజ లను అభినందించారు. వీరికి ప్రోత్సహక పత్రము, నగదు మరియు మెడల్స్‌తో సత్క రించడం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాలక యొక్క ప్రధాన ఉపాధ్యాయరాయులు బి కుసుమాంబ. పాఠశాల కమిటీ చైర్ పర్సన్ప్ రస్నా, నంజంపేట గ్రామ సర్పంచ్ వెంకట రెడ్డి మరియు జిన్నా పాల్గొన్నారు. అధ్యక్షులు మరియు అతిథులు మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న జగనన్న ఆణిముత్యాలు పిల్లలకు ఎంతో ప్రోత్సహకం అన్నారు. పిల్లలు అందరు మంచి మార్కులతో ఉతీర్ణత సాధించాలని మరియు పాఠశాలకు , సమాజానికి మంచి పేరు తీసుకురావాలని పిల్లల్ని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కీలకం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల కీలకమని ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 554 మార్కులతో మొదటి స్థానం సంపాదించిన రెడ్డి ప్రియా 551 మార్కులతో రెండవ స్థానం సంపాదించిన కౌశీయ,549 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచిన నసీన్ ను సన్మానించి నగదు ప్రోత్సాహకాలు, మెడల్స్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిద్దరామయ్య హెచ్ఎం శ్రీవాణి, సర్పంచులు ఎస్ ఏ షూకూర్, ఎంపీటీసీ రెడ్డి అహ్మద్, మంజుల మున స్వామి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మహమ్మద్ రఫీ, స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్. ఎస్. రెడ్డి ప్రకాష్,కాణిపాకంఆలయకమిటీ సభ్యులు మువ్వల నరసింహులు శెట్టి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇమామ్‌లు మౌజన్లు గౌరవ వేతనం కొరకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర -బంగారుపాళ్యం: పూతలపట్టు నియోజకవర్గం పరిధిలోని మసీదులలో పనిచేస్తున్న ఇమాములు మౌజన్లు గౌరవ వేతనం కొరకు దరఖాస్తు చేసుకోవలసిందిగా జిల్లా వక్ఫ్ బోర్డ్ కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్ కోరారు. ఇప్పటికే ప్రభుత్వం జిల్లావ్యాప్తంగా అనేక మసీదులను ఎన్నుకొని వారికి గౌరవ వేతనం అందజేస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి ఆదాయం లేని వనరులు లేని మసీదులలో ఉన్న ఇమాములు మౌజెన్లు జిల్లా వర్ఫ్ బోర్డు ద్వారా దరఖాస్తుల సమర్పించాలని తెలిపారు . మరింత సమాచారం కొరకు 88610045 67 నెంబర్ లో సంప్రదించవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ అధ్యక్షుడు హిద్దు, మండల సేవాదళ్ అధ్యక్షుడు షంషీర్, ప్రధాన కార్యదర్శి సర్దార్ ,హజరత్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

జూన్ 19న శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల

విశాలాంధ్ర - తిరుపతి : భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా టిటిడి షెడ్యూల్ ప్రకారం తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్ల కోటాను విడుదల చేస్తోంది. ఇందులో భాగంగా సెప్టెంబరు నెల కోటాను జూన్ 19న విడుదల చేయనుంది. భక్తులు https://tirupatibalaji.ap.gov.in వెబ్ సైట్ లో వీటిని బుక్ చేసుకోవచ్చు. సెప్టెంబరు నెలకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన ఆర్జిత సేవల ఆన్ లైన్ లక్కీడిప్ కోసం జూన్ 19వ తేదీ ఉదయం 10 గంటల నుండి 21వ తేదీ వరకు ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్ లో టికెట్లు పొందిన వాళ్లు సొమ్ము చెల్లించి వాటిని ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకార సేవాటికెట్లను జూన్ 22వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.సెప్టెంబర్ నెల కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకార సేవ వర్చువల్ సేవల కోటాను, అదేవిధంగా వాటికి సంబంధించిన దర్శన టికెట్ల కోటాను జూన్ 22వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు.సెప్టెంబర్ నెల అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను జూన్ 23వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.జూన్ 22న శ్రీవారి పవిత్రోత్సవాల సేవాటికెట్ల విడుదలతిరుమల శ్రీవారి ఆలయంలో ఆగస్టు 27 నుంచి 29వ తేదీ వరకు జరుగనున్న పవిత్రోత్సవాల సేవా టికెట్ల కోటాను జూన్ 22వ తేదీ ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్ లైన్ లో విడుదల చేయనుంది.భక్తులు ఈ విషయాలను గమనించి సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని కోరడమైనది.

చిరుధాన్య పంటల రైతులను ప్రోత్సహించాలి: జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు : చిరుధాన్య పంటలు పండించేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయం సమావేశపు హాల్ నందు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్ర రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, పలమనేరు కుప్పం,మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ వెంకట రెడ్డి యాదవ్,జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ లతో కలసి నిర్వహించిన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిరుధాన్య పంటలైన రాగి జొన్న సజ్జ ఉలవలు అలసందలు పెసులు వంటి పంటలను పండించేలా రైతులకు అవగాహన కలిగించాలని వ్యవసాయ అనుబంధశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 4 వేల హెక్టార్లలో రాగి పండిస్తున్నారని,ఎక్కువ మంది రైతులు రాగి పంటను పండించే విదంగా ప్రోత్సహింపహాలని,రాగి పంట పండించే రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన రాగి పంటను ప్రభుత్వం ద్వారా సివిల్ సప్లై కార్పొరేషన్ కొనుగోలు చేయడం జరుగు తుందని,కేంద్ర ప్రభుత్వం రాగి కి మంచి ధర ఇస్తుందని తెలిపారు. డ్వామా ద్వారా

ఉద్యాన పంటలు వేసుకునేలా రైతులకు అవగాహన కలిగించాల న్నారు.ప్రస్తుతం జిల్లాలో మామిడి పంటకు మంచి గిట్టుబాటు ధర ఉందని,రైతులందరు ఒకే సారి మామిడి కోసే మార్కెట్ కు తీసుకెళ్లడంతో కొన్ని ఇబ్బందులు ఉంటాయని దీనిపై మామిడి రైతులకు అవగాహన కలిగించాలని సంబందితా అధికారులను ఆదేశించారు.జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాట్లా డుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యిన తర్వాత వ్యవసా యాన్ని ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. రైతులకు రైతు భరోసా,పీఎం కిసాన్ పథకం ద్వారా సంవత్సరానికి రూ.13,500 అందజేయడం తోపాటు పంటల బీమా, పంటలు నష్టపరిహారం, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు రాయి తీపై రైతులకు అందజేయడం జరిగిందన్నారు, ప్రతిరోజు మామి డికాయల ధరలను డిస్ప్లే చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులు ఆదేశించారు. రైతులు చిరు ధాన్య పంటల సాగు వైపు మొగ్గు చూపేలా వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు రైతులకు అవగా హన కల్పించాలన్నారు. వివిధ రకాల ఉద్యాన పంటలు పండించడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చునాని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులందరూ బాగుండాలన్న ఉద్దేశంతో సచివాలయ పరిధిలో నే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎరువులు విత్తనాలు పంపిణీ చేసేలా వ్యవసాయ అధికా రులకు ఆదేశాలు ఇచ్చారని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతుల పక్షపాతిని తెలిపారు. వర్షాలు బాగా పడడం వల్ల వ్యవసాయానికి నీరు సమృద్ధిగా ఉందని, సన్న చిన్నకారు రైతులకు జలకళ పథకం ద్వారా బోర్లు వేయించడం జరిగిందన్నారు. రైతులు ఏ కాలంలో ఏ పంటలు వేసుకోవాలన్న సలహాలు సూచ నలు, ప్రకృతి వ్యవసాయం, చిరు ధాన్యాలు పండించడం వల్ల రైతు లకు అధిక ఆదాయం వస్తుందన్న విషయాలను వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కలిగించాలన్నారు. స్వయంగా వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి రైతులు పండించే పంటలను పరిశీలించడం, వారికి అవసరమైన సలహాలు,సూచనలు అందజేయాలన్నారు.పలమనేరు కుప్పం మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ మాట్లాడుతూ పడమటి ప్రాంతాలలో చిరుధాన్యాలు పండించే రైతులకు ప్రోత్సాహం అందించేలా వ్యవసాయ అధికారు కృషి చేయా లన్నారు. టమోటా మార్కెట్లో దళారుల వ్యవస్థ ఉందని మార్కెట్ శాఖ అధికారులు పరిశీలించాలన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ సలహా మండలి సభ్యులు మాట్లాడుతూ మామిడి కాయలు కొనుగోలు చేసే అన్ని ఫ్యాక్టరీలు ఒకే ధర ఇచ్చేలా అధికారులు ఆదేశాలు ఇవ్వాల న్నారు. గత సమావేశంలో సభ్యులు చెప్పిన సమస్యలను సంబందితా శాఖల దికారు వచ్చి పరిశీలించడం జరిగిందని తెలిపారు.గత సమావేశంలో సభ్యులు లేవలెత్తిన ప్రశ్నలకు సంబందితా వ్యవసాయ శాఖలు తీసు కున్న చర్యలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీ కృష్ణ,ఉద్యాన శాఖ,విద్యుత్, మార్కెటింగ్,డ్వామా అధికారు వివరిం చారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధు సూదన్ రెడ్డి, జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారిణి శోభారాణి,పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రభాకర్,ట్రాన్స్కో ఈఈ హరి,ఎపి యం ఐ పి.పిడి రమణా రెడ్డి,డ్వామా పిడి గంగభావాని, పల్ప్ ప్రాసెసింగ్ యూనిట్ యజమానులు గోవర్ధన్ బాబి, ఇతర సంబంధిత అధికారులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు వెంకట రెడ్డి,శివ ప్రకాష్ రాజు, వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణం మరియు మండల పరిధిలో పలువురు వివిధ అనారోగ్యాలతో చికిత్స పొందుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సహాయం కోరుతూ దరఖాస్తు చేసుకోవడంతో సీఎం సహాయ నిధి నుండి పలువురుకు నగదు మంజూరు కావడంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి చెక్కులు రావడంతో మున్సిపల్ చైర్మన్ హలీం భాష అధ్యక్షతన శుక్రవారం రోజున పట్టణ పరిధిలో ఉన్న 15 మంది బాధితులకు 17 లక్షల 66 వేల రూపాయలు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది అలాగే మండల పరిధిలో దరఖాస్తు చేసుకున్న తొమ్మిది మంది బాధితులకు ఎనిమిది లక్షల 70000 రూపాయలకు సంబంధించిన చెక్కులను మండల ఎంపిపి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ హలీం భాష ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు రాష్ట్రంలో ఉన్న నిరాసితులకు అండగా నిలవడానికి సీఎం సహాయనిధి ఏర్పాటు చేసి నిధులను సమకూర్చి ఎప్పటికప్పుడు బాధితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహాయం అందించడం జరుగుతుందన్నారు అదే రీతిలో పట్టణ మరియు మండల పరిధిలో ఉన్న అభాగ్యులను ఆదుకోవ డంలో భాగంగా రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సీఎం సహాయ నిధి నుండి పలుమార్లు లక్షల్లో బాధితులుకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు అందులో భాగంగా శుక్రవారం రోజున 24 మంది బాధితులకు చెక్కులు మంజూరు కావడంతో వాటిని పంపిణీ చేయడం జరిగిందన్నారు ప్రజా ఆరోగ్యం దృష్ట్యా ప్రజా పక్షాన నిత్యము ప్రజల సేవలే లక్ష్యంగా పనిచేస్తున్న వైఎస్సార్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం వైస్ చైర్మన్ లలిత కుమారి మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి కౌన్సిలర్లు అమ్ము జేఎన్సి నరసింహులు జయ కుమార్ యాదవ్ నాయకులు పెయింట్ శ్రీనివాసులు రమణ లక్ష్మణ్ రాజు చంద్రారెడ్డి యాదవ్ కొత్తపల్లి చెంగరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొమ్మిరి రమణసర్పంచ్‌సంగంఅధ్యక్షుడు సురేందర్ రెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కోగిలేరులో ఉచిత వైద్య శిబిరం

160మందికి వైద్య చికిత్సలు

విశాలాంధ్ర - పలమనేరు : మండలంలోని కోగిలేరు సచివాలయం వద్ద శుక్రవారం పలమనేరుకు చెందిన సాయిరాం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అలాగే ఆర్ ఎన్ హెల్త్ కేర్ వారి ఆధ్వ ర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసి 160 మందికి వైద్య చికిత్సలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా బిపి, షుగర్, కంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ రమేష్‌బాబు మాట్లాడుతూ... గంగవరం మండలం కల్లుపల్లికి చెందిన దళిత నాయకుడు చిన్న జన్మదినాన్ని పురస్కరించుకొని కోగిలేరులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించామన్నారు. సాయిరాం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఆర్ఎన్ హెల్త్ కేర్ ఆసుపత్రుల వారి సహకారంతో మారుమూల ప్రాంతమైన కోగిలేరులో ఉచితంగా వైద్య సేవలు అందించడం గొప్ప విషయమని ఈ సందర్భంగా వైద్యులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే పైల్స్, మొలలు, ఫిష్టులా, ఫిషర్, వరిబీజం, కొవ్వు గడ్డలు వంటి చికిత్సలు ఆర్ఎన్ ఆసుపత్రిలో తక్కువ ధరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గణపతి, వీఆర్వో సుధాకర్, సచివాలయ సిబ్బంది, ఆర్ఎన్ హెల్త్ కేర్ డాక్టర్ రవితేజ, సిబ్బంది వేణు, పార్థసారథి, కీర్తి, హేమ, శ్రీ దుర్గా ల్యాబ్ సిబ్బంది ఆంజప్ప, కళ్యాణ్, ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సిబ్బంది. రామలక్ష్మి, స్థానికనాయకులు సుబ్రహ్మణ్యం, విజయ్, కృష్ణప్ప, చలమంగళం బాబు, వాలంటీర్లు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు మార్గం సుగమం

- ప్రజాసంఘాల నాయకుల హర్షం

విశాలాంధ్ర - చౌడేపల్లె : పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లెలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు మార్గం సుగమమం కావడంతో వివిధ ప్రజా సంఘాల నాయకుల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 12వ తేదీ పుంగనూరు శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ అటవీ విద్యుత్ శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఎస్సీ,ఎస్టీ,బీసీ,క్రిస్టియన్,మైనారిటీ నాయకులు విగ్రహం ఏర్పాటుకు అర్జీ సమర్పించగా సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఆదేశాలు చేశారన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జునకి సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా నిధుల కొరకు అర్జీ సమర్పించగా సానుకూలంగా స్పందిస్తూ అధికారులకు ఇవ్వటం శుభపరిణామమన్నారు.దీంతో శుక్రవారం మండల రెవెన్యూ తహసిల్దార్ ఎస్.మాధవ రాజు,మండల సర్వేయర్ గుణశేఖర్,రెవెన్యూ సెక్రెటరీ నాగేందర్ రెడ్డి,గుర్రప్పలు స్థలాన్ని పరిశీలించి చూపించారు.అదేవిధంగా మండల నిధులతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని ఎంపీపీ గాజుల రామ్మూర్తికి సమర్పించిన వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ సహకరిస్తామని భరోసానిచ్చారు.ఇక మాజీ జడ్పీ వైస్ చైర్మన్,వైసిపి ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి సహకారంతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమానికి గౌడపల్లి అంబేద్కర్ భవన అధ్యక్షులు బ్యాంక్ రెడ్డప్ప,కూరకొట శ్రీనివాసులు,పూల శ్రీనివాసులు,చెక్కల గంగాధరం,గోవిందు,జి కృష్ణమూర్తి,ఆములుగుంట వేణు,వాసు,ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ క్రిస్టియన్ నాయకులు తహసిల్దారుకి మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.

విదేశీ మార్కెట్లోకి జిల్లా సమాఖ్య ఉత్పత్తులు

- లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర- చిత్తూరు: అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంలో చిత్తూరు జిల్లా మహిళా సమాఖ్య ద్వారా తయారుకాబడిన పలు చిరుదాన్యాల ఉత్పత్తులను విదేశీ మార్కెట్లోకి శ్రీకారం చుట్టింది. జిల్లా మహిళ సమాఖ్య ద్వారా తయారుచేసిన చిరుధాన్యాల ఉత్పత్తులకు విదేశాలలో కూడా మంచి మార్కెట్ లభించడం ఎంతో గర్వకారణమని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ అన్నారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నడుపబడుతున్న చిత్తూరు జిల్లా మహిళా సమాఖ్య సంఘ సభ్యులు చిరుధాన్యాలతో తయారుచేసిన పలురకాల తినుబండారాల ఉత్పత్తులను అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రానికి ఎగుమతి చేస్తున్న సందర్భంగా డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.ఎం.కె. తులసి ఆధ్వర్యంలో జిల్లా మహిళాసమాఖ్య సభ్యులు శుక్రవారం కలెక్టర్ కార్యలయంలోని చాంబర్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన చేతుల మీదుగా ఉత్పత్తులను విదేశీ మార్కెట్ లోకి విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా మహిళాసమాఖ్య స్వయం సమృద్ధి సాధిస్తూ, ఆర్థిక వనరులనుసొంతంగా సమకూర్చు కోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ ఎగుమతి కొరకు పలురకాల చిరుధాన్యాలతో రాగమురుకులు, సజ్జచెక్కలు, సజ్జ అరిసెలు, కొర్రలడ్డు, రాగి లడ్డు, జొన్న లడ్డు, సజ్జలతో చేసిన బూరెలు, జొన్న మిక్చర్ వంటి పలురకాల తినుబండారాలను స్వయం సహాయక సంఘ మహిళలు తయారుచేయడం జరిగింది. ఉత్పత్తుల మన్నిక ఎక్కువకాలం ఉండడం కొరకు మంచి ప్యాకింగ్ మెళకువలు పాటించడం ద్వారా వాటి క్వాలిటీ పెంచడం జరిగిందని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు.మొట్టమొదటి ఎగుమతి ఆర్డర్ జిల్లా కలెక్టర్ ద్వారా మార్కెట్ లోకి ప్రవేశపెట్టడం తమకు చాల సంతోషంగా ఉందని స్వయం సహాయక సంఘ మహిళలు అభిప్రాయం వ్యక్తం చేసారు. విదేశాలలో మంచి గిరాకీ ఉన్న మన చిరుదాన్యాల ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించడం కొరకు తగినన్ని ప్రణాళికలు సిద్ధంచేసుకోవడం జరిగిందని ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి అన్నారు. ఈ కార్యక్రమంలో జె.డి.ఎం. సరితా రెడ్డి, జిల్లా సమాఖ్య సభ్యులు నూర్జహాన్, సెల్వీ, లోకేశ్వరి, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ ఆఫీస్ పనివేళలు తెలపండి: సిపిఐ

విశాలాంధ్ర - పుంగనూరు : పుంగనూరు రూరల్ హౌసింగ్ ఆఫీస్ కు రోజువారీ పదుల సంఖ్యలో లబ్దిదారులు వస్తున్నా కార్యాలయంలో సిబ్బంది ఒక్కరూ అందు బాటులో లేకపోవడం దారుణమని సిపిఐ పట్టణ కార్యదర్శి రామ్మూర్తి విమర్శి ంచారు.. శుక్రవారం ఉదయం కార్యాలయం వద్ద లబ్ధిదారులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 30లక్షల మందికి ఇండ్లు ఇప్పిస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న నేపథ్యంలో ఆఫీస్‌లో అధికారులు లేకపోవడం ఏంటి టని అన్నారు.. హౌసింగ్ అధికారుల వ్యవహారం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఉద్యమం చేపడతామని హెచ్చ రించారు..ఈ ఉద్యమానికి జిల్లా సహాయ కార్యదర్శి టి జనార్ధన్ కూడా ప్రత్యక్షం గా పాల్గొంటారని పేర్కొన్నారు.

సామాజిక సేవ కార్యకర్తకు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర - పలమనేరు : మండల పరిధిలోని కల్లుపల్లి గ్రామంలో ఉన్న సామాజిక సేవ కార్యకర్త దళిత నాయకుడు కే చిన్న హేమ పుట్టినరోజు సందర్భంగా ఆర్ ఎన్ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో డాక్టర్ రవితేజ చిన్నాన్న ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రవితేజ మాట్లాడు తూ... కరోనా సమయం నుంచి అనేక సందర్భాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చిన్న సి హెల్త్ కేర్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్థసారథి, కీర్తి,పవన్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

దళితులకు రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర - గంగవరం: మండలంలోని కల్లుపల్లి పంచాయతీకి బూడిదపల్లె దళితులకు అగ్రకులాల వారి నుండి రక్షణ కల్పించాలని కోరుతూ శుక్రవారం జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాల యం ముందు బాధితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డివి మునిరత్నం, వేలాయు ధం,పార్థసారధి, మాట్లాడుతూ బూడిదపల్లె నరసింహులు కుటుంబం 60 సంవత్సరాల నుండి కాపురం ఉంటున్న ఇంటి స్థలములో బాత్రూం నిర్మాణం చేపడుతుంటే చూసి ఓర్వలేని అగ్రకు లాలు వారు నిర్మాణ పనులు చేయకుండా అడ్డుపడడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. గ్రామంలో దళిత వాడుకు వచ్చే త్రాగునీటి పైపులైన్ ధ్వంసం చేసి రెండు సంవత్సరాల నుండి నీళ్లు రానివ్వ కుండా చేస్తున్నారంటే అక్కడ దళితులు పరిస్థితి ఎలా ఉంటుందో మండల అధికారులు దృష్టి సారించాలన్నారు. గతంలో గ్రామంవద్ద దళితులకు రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్మశానానికి కేటాయిస్తే దాన్ని కూడా అగ్రకుల పెత్తందారులు ఆక్రమిం చుకొని శవాలను ఖననం చేయనివ్వకుండా అడ్డుపడడం దుర్మార్గమన్నారు. గ్రామస్తులు పొలాలకు చెరువులకు వెళ్లే రహదారులను సైతం ఆక్రమించి దారి లేకుండా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలో జస్టిస్ పున్నయ్య కమిషన్ ఎస్సీ,ఎస్టీ మానిటరి కమిటీలు ద్వారా దళితులకు అవగాహన కల్పించాల్సిన అధికారులే బాధ్యతారాహిత్యం వ్యవహరించడం వలన ఎస్సీ ఎస్టీలను దాడులతోపాటు, వివక్షకు గురిచేస్తున్నారని దుయ్యబ ట్టారు. అనంతరం తహసిల్దార్ అమర్నాథ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మణి, బోయకొండయ్య రాజేశ్వరి, రాజమణి, సుబ్రహ్మణ్యం, నరసింహులు, బాల నాగరాజు ,బాధితులు పాల్గొన్నారు.

మండల తహసీల్దార్‌గా రవికుమార్

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం మండల తహసీల్దార్ గా రవికుమార్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో పుత్తూరు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ గా పనిచేసి కార్వేటినగరంకి పదోన్నతపై రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులకు రెవెన్యూ సమస్యలు లేకుండా పరిష్కారానికి ఇబ్బంది లేకుండా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

సూరయ్యగారిపల్లిలో ఆకస్మికంగా తనిఖీలు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం ఎస్ నడింపల్లి పంచాయతీ సూరయ్యగారిపల్లి, కరకమంద, ఎస్ నడింపల్లిలలోని మండల ప్రజాపరిషత్ పాఠశాలల్లోనూ మరియు అంగన్వాడీ సెంటర్లలోనూ ఎంపీపీ ఈశ్వరయ్య వైస్ ఎంపీపీ ప్రభాకర్ స్థానిక సర్పంచ్ కె వి రమణ గారు లు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు, పాఠశాలల్లో గోరుముద్దను విద్యార్థులకు అందిస్తున్న తీరు గురించి పరిశీలించడం జరిగింది అంగన్వాడీలలో గార్భవతులకు బాలింతలకు అందిస్తున్న విధానం గురించి తెలుసు కోవ డం తోపాటు విద్యార్థులు హాజరుతో పాటు రికార్డులను కూడా పరిశీలించిండం జరిగింది.

బడి ఈడు పిల్లలు బడిలో చేరాలి

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణంలోని ఎంపీపీ ఉర్దూ స్కూల్ కాకాతోపు ప్రధానో పాధ్యాయులు ఏ. మునఫ్ ఆధ్వర్యంలో కాకతోపులో సందర్భించి 5 సంవత్సరాల పిల్లలను పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలలో అమలుచేస్తున్న జగనన్న విద్యా కానుక, అమ్మబడి, మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని పిల్లల తల్లితండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్ర పాలకే కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంబి కుమార్ రాజా

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ గా బంగారుపాళ్యం కు చెందిన ఎంబి కుమార్ రాజా శుక్రవారం విజయవాడలో ప్రమాణ స్వీకారం చేశారు. బీసీ కార్పొరేషన్ ఎండి మాధవి లత ఆయనచే ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్రస్థాయి పదవిని తనకు అప్పగించిన ముఖ్యమంత్రి జగన్ కు జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నిర్దేశించిన పనిని సమర్ధంగా నిర్వర్తిస్తానని పాల ఏకరి కుల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు పాళ్యం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారే సోమశేఖర్ తో పాటు పలువురు పాల ఏకరి సంఘ డైరెక్టర్లు పాల్గొన్నారు.

చంద్రబాబు సన్మానించిన డాక్టర్ తామస్, నాగేశ్వరరాజు

విశాలాంధ్ర - కార్వేటినగరం : జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని కుప్పంలో జరిగిన లో టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ వి ఎం థామస్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు రాజు పుష్పగుచ్చం అందించి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు 2024ఎన్నికలలోప్రజలంతా మమేకమై విజయం సాధించాలని సూచించారు.

డిప్యూటీ సీఎంను సన్మానించిన కేశవరెడ్డి

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరంలోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి రూ.35 లక్షల రూపాయలు ఫ్లోరింగ్ కు నిధులు మంజూరు చేయడం నారాయణస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు కే కేశవరెడ్డి సాలువలు కప్పి సన్మానించారు. ఆలయాన్ని అభివృద్ధి చేయడం పట్ల ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డిని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శేఖర్ రాజు, వైస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి , మాజీ తుడ చైర్మన్ కృష్ణ రెడ్డి, వైసిపి నాయకులు చందురాజు, వెంకటరత్నం, దీపక్ రెడ్డి,పురందర్, దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి అధికారంలోకి రావడం ఖాయం

- థామస్ ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపుతాం

విశాలాంధ్ర - కార్వేటినగరం : రానున్న 2024 ఎన్నికలలో టిడిపి అధికా రంలోకి రావడం తథ్యమని, అలాగే జీడి నెల్లూరు నియోజకవర్గం నుండి డాక్టర్ థామస్ను ఎమ్మెల్యేగా గెలిపించి శాసన సభకు పంపాలని ప్రతి కార్యకర్త పనిచేయాలని జీడి నెల్లూరు కోఆర్డినేటర్ భీమినేని చిట్టిబాబు నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం కార్వేటినగరం మండల పార్టీ కార్యాలయంలో పరిచయ కార్యక్రమం సమావేశానికి పార్టీ అధ్యక్షులు చెంగ్రాయల్ యాదవ్ అధ్య క్షత వహించారు. ఈ సందర్భంగా ప్రతి కార్యకర్త కలిసిమెలిసి ఐక్యమత్యంగా ఉంటూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. జీడి నెల్లూరు ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి ఇంచార్జ్ డాక్టర్ వి. ఎం థామస్ మాట్లాడుతూ ఆరు మండలాల నుంచి వచ్చిన అధ్య క్షులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా ఉంటూ చంద్రబాబు నాయుడుకి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. తాను రాజకీ యాలలో ప్రజలకు సేవ చేయడానికి రావడం జరిగిందన్నారు. తాను పేదకుటుం బంలోపుట్టిన డాక్టర్‌గా ప్రజలకుసేవలు చేస్తానని పేర్కొన్నారు.

డాక్టర్ థామస్కో పూలవర్షం: డాక్టర్ థామస్కు కార్వేటినగరం టిడిపి కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా టిడిపి కార్యకర్తలు పూల వర్షం కురిపించి , థామస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్ర మంలో మండల కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు, రాష్ట్రఎస్సీసెల్ కార్యదర్శి దాము, మాజీ డి ఎల్ డి ఏ చైర్మన్ తిరుమలనాద్, జీడి నెల్లూరు బిసి సేల్ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, మాజీ ఎంపీపీ జనార్దన్ రాజు, వాసుదేవ రెడ్డి, ప్రసాద్,కే. ప్రసాద్,మనోజ్, జగన్నాథం, మురళి కృష్ణంరాజు, తిరుమల, బీగాల రమేష్, గుండయ్య, సందని, ఆరు మండలాలు చెందిన పార్టీ అధ్యక్షులు, టిడిపి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజకీయ పార్టీ ప్రకటన చేయనున్న వ్యాపారవేత్త

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి దిశగా పార్టీ ఏర్పాటు

బీసీల రాజ్యాధికారం కోసమే రాజకీయ పార్టీ: రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర - పుంగనూరు: బడుగు బలహీన వర్గాల నేత ప్రముఖ వ్యాపారవేత్త రాష్ట్ర యువ నాయకులు బి.రామచంద్ర యాదవ్ స్వతహాగా చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండలానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ పుంగనూరు నియోజవర్గంలో ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయ అవకాశం కొరకు పుంగనూరు పట్టణంలో 2019 ఎన్నికలకు ఒక సంవత్సరం ముందుగా నివాసం ఏర్పాటు చేసుకుని దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన వ్యక్తిగత నిధులు ఏర్పాటు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది 2019 ఎన్నికల ముందే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రాజకీయ పార్టీ పెట్టి బడుగు లకు రాజ్యాధికారం అందించాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్లాలని చూసినప్పటికీ 2019 ఎన్నికలు సమీపించడంతో సమయం లేక రాజకీయ పార్టీ పెట్టలేమని తెలుసుకోన్న ఆయన చివరకు 2019 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో పుంగనూరు నియోజకవ ర్గనుండి జనసేన పార్టీ తరఫున శాసనసభ్యులుగా పోటీ చేసి దాదాపు 16 వేల 500 పైచిలుకు ఓట్లు సాధిం చడం జరిగింది ఎన్నికల తర్వాత జనసేన పార్టీని వదిలి ఏ పార్టీకి సంబంధం లేకుండా ప్రజా సమస్య లపై రైతు సమస్యలపై నిత్యము పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలవడం జరిగింది అంతేగాక నియోజకవర్గ పరిధిలోఏనుగుల దాడుల్లో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం సాయం అందించు కోవడ ంతో తాను వ్యక్తిగతంగా నగదు సాయం అందించి అండగా నిలవడం జరిగింది ఎప్పటికప్పుడు ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండ కట్టడం జరిగింది నిరుద్యోగ యువత పక్షాన పోరాటం చేయడం జరిగింది గత నాలుగు సంవత్సరాలు కాలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అందు బాటులో ఉండే విధంగా పుంగనూరు లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోని అధికార పార్టీకి చెందిన రాష్ట్ర మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై విధానపరమైన వ్యక్తిగత అంశాలపై విమర్శలు గుప్పిస్తూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచర ఆగ్రానికి గురి కావడం జరిగింది ఒకానికొక దశలో రామచంద్ర యాదవ్ ఇంటిపై వైసీపీ శ్రేణులు మంత్రి అనుచరులు దాడికి పాలపడం జరిగింది అందులో భాగంగా తన ఇంటిపై జరిగిన దాడిని సామాజిక మద్యమాల్లో ప్రజలను ఆకర్షించే విధంగా ప్రచారం చేయడంతో పాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమీషా దృష్టికి తీసుకోని వెళ్లి ఒక ముఖ్యమంత్రి ఆ ఆపై స్థాయికి కల్పించే వై ప్లస్ కేటగిరి భద్రతను తను తెచ్చుకోవడం జరిగింది భద్రత వచ్చినప్పటి నుండి ప్రభుత్వంపై ఎప్పటికప్పుడు విమర్శలు గుప్పిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ రాష్ట్రంలో ఉన్న ప్రధాన సమస్యలపై కేంద్రం దృష్టికి తీసుకోని వెళ్లడం జరిగింది కొన్ని సమస్యల పట్ల కేంద్రం స్పందిం చడం జరిగింది ఇలా ప్రజా సమస్యల పట్ల మక్కువతో రాజకీయాలపై ఆసక్తితో ఈ నెల 18వ తేదీన ఆదివారం రోజున తన జన్మదినం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా తన అనుచరులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వ హించే రోజున రాజకీయ పార్టీ ప్రకటన చేయాలని ఉద్దేశంతో సామాజిక మద్యమాల్లో తన అనుచరులు ద్వారా పోస్టు పెట్టించడం జరిగింది నియోజకవర్గ పరిధిలో అయితే ఎక్కడ చూసినా రాజకీయ పార్టీలుకు చెందిన నేతలు కార్యకర్తలు రామచంద్ర యాదవ్ ఏ పార్టీ నుండి వస్తారో అంటూ ఎక్కడ చూసినా గుసగుసలాడడం జరుగుతున్నది ఆయన మాత్రం రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల వారు 50 శాతం ఉన్నప్పటికీ ఏ రాజకీయ పార్టీ నుండి బడుగులకు రాజ్యాధికారం దక్కలేదని ఉద్దేశ ంతో బడుగులకు రాజ్యాధికారమే దిశగా పార్టీ నెలకొల్పాలనే ఆలోచనతో ఆదివారం రోజున రాష్ట్రంలోని విజయవాడ నడిబొడ్డున బడుగు బలహీన వర్గాల రాజకీయ పార్టీ ప్రకటన చేయడం జరుగుతున్నది ఏదేమైనా రాజకీ య పార్టీ స్థాపించి బడుగులకు రాజ్యాధికారం సాధిస్తారు లేదో ప్రజలు వేచి చూడాల్సిన అవసరం ఉన్నది.

టిడిపి మండల అధ్యక్షుడు తీరుపై పోరు...?

విశాలాంధ్ర-వెదురుకుప్పం: వెదురుకుప్పం మండలంలో మండల అధ్యక్షుడు లోకనాథరెడ్డి తీరు పై గత వారం రోజులుగా ఇంటిపోరు నడుస్తోంది.గత కొంతకాలం ముందు జీడి నెల్లూరు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల అధ్యక్షులు కలసి సమన్వయ కర్త భీమినేని చిట్టిబాబు పై ఫిర్యాదు చేసిన విషయం తెల్సిందే.ఈక్రమంలో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అందరిని పిలిపించి నియోజకవర్గ ఇంచార్జిగా డాక్టర్ థామస్ ను ప్రకటించారు.అప్పటికి నియోజకవర్గం లో ఏకాభిప్రాయం తో పనిచేయడానికి సయోధ్య కుదరలేదు.విస్తృత సమావేశం పేరుతో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి నియోజకవర్గ పరిధి లో క్యాడర్ ఉన్న నాయకులకు పిలుపునిచ్చారు. శ్రీరంగరాజపురం లో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పార్టీ శ్రేణులు పరస్పర మాటల దాడికి దిగారు.సమావేశం వాయిదా పడింది.అప్పటి నుంచి కొత్త గొడవలు తెరమీదకొచ్చాయి. ఆనాడు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ బి సుధాకర్ రెడ్డి,మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి సూచనల మేరకు పార్టీ అధిష్టానం ఓసి సామాజిక వర్గానికి చెందిన లోకనాథ రెడ్డి ని మండల అధ్యక్షులు గా నియమించారు.వయోభారం కూడా ఉన్న ఆయనకు మండల పార్టీ నాయకులు సహకారంతో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేశారు.ఈనేపథ్యంలో స్థానికంగా మండల పార్టీ నాయకులు క్యాడర్ ని మండల అధ్యక్షుడు లోకనాథ రెడ్డి సంప్రదించకుండా మిగతా జీడి నెల్లూరు నియోజకవర్గంలోని ఆరు మండల అధ్యక్షులు తో చేతులు కలిపి సమన్వయ కర్త చిట్టిబాబు నాయుడు నాయకత్వం వద్దని ఎలా పిర్యాదు చేస్తారని గొడవలు చోటుచేసుకున్నాయి. సమన్వయ కర్త వల్ల ఏదయినా చిన్నపాటి సమస్య ఉంటే ముందుగా మండల సమావేశం ఏర్పాటు చేసి ఎందుకు చెప్పలేదని క్షేత్రస్థాయి శ్రేణులు ప్రశ్నించాయి.ఈ గొడవలు గ్రూపు రాజకీయాలకు తెరలేచిందని చెప్పొచ్చు.ఈ క్రమంలో 25 గ్రామ పంచాయతీ ల్లో గ్రామకమిటీ అధ్యక్షులు సమావేశం ఏర్పాటు చేసి సామూహికంగా మండల అధ్య క్షుడు లోకనాథ రెడ్డి మాకొద్దని పదవి నుంచి తొలగించాలని ఏకాభిప్రాయం తో నిర్ణయం తీసుకున్నారు. పార్టీ బలోపేతం కోసం నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో కృషి చేస్తున్న మీడియా కోఆర్డినేటర్ కిషన్ చందు మరియు మాజీ మండల అధ్యక్షులు మోహన్ మురళి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్సులు తీర్మానం చేసుకున్నారు.ఈ క్రమంలో ఇప్పటికి సుమారుగా 17 మంది గ్రామ కమిటీ అధ్యక్షులు సంతకాలు చేసిన ప్రతిని పార్టీ అదినేత చంద్రబాబు నాయుడు కి అందివ్వ నున్నట్లు చెబుతున్నారు.మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ రెడ్డి ఒంటెద్దు నిర్ణయాల పై మాత్రమే పిర్యాదు చేస్తున్నామని చెప్పారు, కానీ రాష్ట్ర నాయలకుల పై ఫిర్యాదు చేస్తున్నట్లు వచ్చిన వదంతులు నమ్మవద్దని పార్టీ శ్రేణులకు చెప్పారని తెలిసింది.ఏది ఏమయినా పార్టీ లో ఎంజరుగుతుందో అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సిందే..

కార్మికులు సమస్యలు పరిష్కరించండి

కలెక్టరేట్ ఎదుట ద్రవిడ యూనివర్సిటీ కార్మికుల ధర్నా

విశాలాంధ్ర -చిత్తూరు : కుప్పం ద్రవిడ యూనివర్శిటీ కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం 50రోజులగా పోరాటం చేస్తున్న అధికారుల స్పందించకపోవడం దారుణమని వెంటనే పరిష్కారం చేసే దిశగా కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేంద్రన్, జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజులు మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం వేతనాల పెంచాలని యూనివర్సిటీ అధికారులకు వ్రాత పూర్వకంగా నోటీస్ ఇచ్చి పోరాట బాట పడితే దాన్ని పరిష్కారం చేసే దిశగా ఆలోచించాలే గాని కార్మికులను భయపెట్టే పని చేయించుకోవడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. సమస్యలు పరిష్కారానికి ఆదిశగా ప్రయత్నాలు చేయాలే తప్ప భయపడితే యూనివర్సిటీ కార్మికులకు ఒంటరిగా లేరని వారికి రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు అండగా ఉన్నారని తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలు ఇవ్వకుండా పాత వేతనాలు ఇస్తామని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు .మానవత దృక్పథంతో పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని శాంతియుతంగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. అలాంటి శాంతియుత పోరా టాన్ని కార్మికులను రెచ్చగొట్టే పద్ధతుల్లో పోటీ కార్మికులు పెట్టి పని చేయిస్తామని చెప్పడం సరైనది కాదన్నారు. అలాంటి చర్యలను కార్మికులు ఐక్యంగా త్రిప్పికొడతారని తెలిపారు. సిఐటియు అనుబంధ సంఘాలన్నీ ద్రవిడ యూనివర్సిటీ కార్మికుల కు మద్దతుగా రోజు పోరాటాలు చేస్తాయని హెచ్చరించారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిఐటియు అండగా ఉంటుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని యూనివర్సిటీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలనిలేని పక్షంలో జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చ రించారు. పోరాటానికి సంఘీభావంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఓబులురాజు, కార్మికయూనియన్‌నాయకులురవిలతో పెద్దసంఖ్యలో ద్రవిడ యూనివర్సిటీ కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం ఆర్ వడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి (60) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. పులిచెర్ల మండలం తేట్టుపల్లెకు చెందిన ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి పాఠశాలలో తీవ్ర అస్వస్థత గురి కావడంతో గ్రామస్తులు హుటాహుటిన మంగళంపేట ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షిం చగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. 1998 డిఎస్సి కౌన్సిలింగ్ ద్వారా ఉపాధ్యాయుడిగా ఎన్నికైన ప్రభాకర్ రెడ్డి ఈ ఏడాది ఏప్రిల్ 13వ తేదీ ఆర్ వడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలో చేరారు. ఈయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈయన మృతి పట్ల ఎంఈఓ సిద్ధరా మయ్య, సిఆర్పిలు మునీశ్వర ,మునీర్ అహ్మద్ ,వేణుగోపాల్ ,అశ్రు ప్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ గోవర్ధన్, ఐఇఆర్టి వెంకటరమణ ,సి ఓ ఇంతియాజ్ ,ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు.

శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న కాణిపాక ఆలయ ఇఓ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారిని శ్రీ స్వయంభు వరసిధి వినాయక స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు మోహన్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై ఆలయానికి శ్రీ స్వయంభు వరసిధి వినాయక స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు మోహన్‌రెడ్డికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు శేష వస్త్రంతోసత్కరించి స్వామి అమ్మ వార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్ర

మంలో డిప్యూటీ ఈవో జే వెంకటసుబ్బయ్య, దేవస్థానం పాలక మండలి సభ్యురాలు వసల సుమతి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ నాయుడు, దేవస్థాన సిబ్బంది పసుపులేటి కామేశ్వరరావు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా



కృష్ణమనాయుడు కుంట పనులను వేగవంతం చేయండి: మేయర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి చెన్నారెడ్డి కాలనీలో వున్న పురాతన కృష్ణమనాయుడు కుంట పనులను వేగవంతంగా పూర్తిచేయాలని తిరుపతి నగర మేయర్ శిరీష తెలిపారు. శుక్రవారం చెన్నారెడ్డి కాలనీ లోని కృష్ణ మనాయుడు కుంట పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ శిరీష మాట్లాడుతూ చెన్నారెడ్డి కాలనీలోని పురాతన కుంట పూర్తి స్థాయిలో పాడైపోయి శిథిలావస్థకు చేరుకోవడంతో స్థానికుల విజ్ఞప్తి మేరకు పాత కట్టడాలను సంరక్షించుకోవాలనే దృక్పథంతో ఈ కుంటను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వివరించారు. మొదటి, రెండో దశ 98 లక్షల రూపాయల వ్యయంతో మొదటిదశ పనులు పూర్తి చేయడం జరిగిందని, రెండవదశ పనుల్లో కుంట చుట్టూ ప్రహరి గోడలు నిర్మించడం, కుంటలోపలి వైపు వాకింగ్ ట్రాక్ ఏర్పాటుచేయడం, పచ్చదనం పెంపొందించడం, లైటింగ్ పనులు చేపట్టడం, రెయిలింగ్ నిర్మించడం జరుగుతుందన్నారు. పనులను వేగవంతం చేసి పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ పునీత, డిఈ గోమతి,వై.యస్.ఆర్.సి.పి. నాయకులు వెంకటేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద సహాయ చర్యల్లో తిరుపతి నగరపాలక సంస్థ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి శ్రీగోవిందరాజస్వామి ఉత్తర మాడా వీధిలోని లావణ్య ఫోటో ఫ్రేమ్స్ షాపులో శుక్రవారం జరిగిన భారీ అగ్ని ప్రమాధంలో అగ్నిమాపక సిబ్బందికి తోడ్పాటుగా తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశాలపై వాటర్ ట్యాంకులను సమకూర్చడం, అగ్ని కీలలు మిగతా ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు తీసుకునే విషయంలో సహాయమందించినట్లు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, శ్రీనాథ్ రెడ్డిలు తెలిపారు. అగ్నిప్రమాధం జరిగిన వెంటనే ప్రమాధ ప్రాంతానికి వచ్చిన తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్ సహాయక సిబ్బందికి తోడ్పాటును అందించాలని సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా టిటిడి ఇఓ ధర్మారెడ్డి, జేయిఓ వీరబ్రహ్మం సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించడం జరిగింది. అగ్నిమాపక సిబ్బందికి అవసరమైన నీరును మునిసిపల్ కార్పొరేషన్ ట్యాంకర్లు సుమారు 20 వరకు వెను వెంటనే తెప్పించి అందించడం జరిగింది. మరో 10 ట్యాంకర్ల వరకు నీటిని సిద్దంగా వుంచడం జరిగింది. అదేవిధంగా ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బంది కూడా సహాయ చర్యల్లో పాల్గొనడం జరిగింది.

ప్రైవేటు పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరుగుతోందని తొట్టంబేడు వైసీపీ మండల కన్వీనరు ఉన్నం వాసుదేవనాయుడు, వైఎస్ ఎంపీపీ మల్లికమ్మ అన్నారు. తొట్టంబేడు మండలం కన్నలి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో శుక్రవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైసీపీ మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవనాయుడు, వైస్ ఎంపీపీ మల్లికమ్మ హాజరయ్యారు. పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన ఎల్. ఉషారాణి (557), కె.వేణు చంద్రిక (552), ఎస్. వెంకటసాయి (533)కి అతిథుల చేతుల మీదగా ఆణిముత్యాలు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వాసుదేవ నాయుడు మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది పాస్ అవుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సీటు కోసం అధిక పోటీ ఉంటుందని అన్నారు. ప్రతిష్టాత్మకంగా విద్యను అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కో- ఆప్షన్ సభ్యులు ప్రేమ్ కుమార్,వెంకటేశ్వర్లు,విద్యాకమిటీవైస్ చైర్మన్ , భాస్కర్‌రెడ్డి, ప్రధా నోపాధ్యాయులుదామోదర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇల్లు కోల్పోయిన బాధితులకు న్యాయంచేయాలి

బాధితుల ముసుగులో ఆక్రమణకు గురవుతున్న స్మశాన స్థలాన్ని కాపాడండి : సిపిఐ జిల్లా కార్యదర్శి పి .మురళి

విశాలాంధ్ర - తిరుపతి : పద్మావతి పురం రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని, బాధితుల ముసుగులో ఆక్రమణ గురవుతున్న స్మశాన స్థలాన్ని కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ శుక్రవారం ఉదయం 10 గంటలకు సిపిఐ ఆధ్వర్యంలో ఇల్లు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని పద్మావతి పురం పంచా యతీ కార్యాలయం వద్ద నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి మాట్లాడుతూ తిరుపతి నగరాభివృద్ధి విస్తరణలో భాగంగా తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డి రహదారుల విస్తరణ చేయడాని సిపిఐ అభినందిస్తున్నామని అందులో భాగంగా పద్మా వతిపురంలో రోడ్డు విస్తరణలో భాగంగా పూర్తిస్థాయిలో పదిమంది ఇల్లు కోల్పోవడం జరిగిందని, నలుగురు ఇల్లు కొంత భాగం కోల్పోవడం జరిగింద న్నారు .రెవెన్యూ అధికారులకు గాని, పంచాయతీ అధికారులు కానీ ఎలాంటి సంబంధం లేకుండా పద్మావతిపురంలో ఉన్న అధికార పార్టీ నాయకులు రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని ఇల్లు కోల్పోయిన వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని చెప్పి నమ్మించి ఇల్లు కొట్టేసిన తర్వాత వారి అనుచరులకు మాత్రం అవకాశం కల్పించి , పూర్తి స్థాయిలో ఇల్లు కోల్పోయిన వారికి అన్యాయం చేసి అడిగితే మీకు దిక్కున చోట చెప్పుకోండి అని వారిని భయభ్రాంతులకు గురి చేస్తు న్నారని వాపోయారు. అక్కడ ఇల్లు కోల్పోయిన వారికి 210 అంకణాల అవసరమైతే స్మశాన స్థలాన్ని 650 అంకణాలు క్లీన్ చేశారని మిగిలిన 390 అంకణాలు స్థానికంగా ఉన్న అధికార పార్టీ నాయకులు పంచుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఈ విషయం తెలుసుకొని నెల క్రితం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఇల్లు కోల్పోయిన బాదితులకు న్యాయం చేయాలని పెద్ద ఎత్తున పోరాటం చేయగా విఆర్ఓ గారు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తిరుచానూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ అందరూ కలిసి ఒక కమిటీని నియమించి బాధితులందరికీ న్యాయం చేస్తామని మిగిలిన స్మశాన స్థలాన్ని ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందని హామీ ఇచ్చారు. నెలరోజులు గడుస్తున్న రెవెన్యూ అధికారులు, పంచాయతి అధికారులు ఏమని మాత్రం పట్టించుకోకుండా స్థానిక అధికార పార్టీ నాయకులకు భయపడి బాధితులకు న్యాయం చేయకుండా ఆక్రమణకు గురవుతున్న స్మశాన స్థలాన్ని కాపాడ కుండా నిమ్మక నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నా రని ధ్వజమెత్తారు. ఇల్లు కోల్పోయిన బాధితులకు న్యాయం చేసేంతవరకు, ఆక్రమునకు గురవుతున్న స్మశాన స్థలాన్ని కాపాడుట కోసమై భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ప్రతి రోజు నిరసన దీక్ష చేపడతామని తెలిపారు. పద్మావతి పురం పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో నిరసన దీక్ష వద్దకు చేరుకొని ఇల్లు కోల్పోయిన పదనాలుగు మందికి న్యాయం చేస్తా మని, స్మశాన స్థలం ఆక్రమణకు గురికాకుండా కాపాడుతామని తక్షణమే అక్కడ నిర్మాణ పనులు కూడా ఆపివేసి బాధితులు అందరితో మాట్లాడిన తర్వాతనే నిర్మాణ పనులు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమం విరమించడం జరిగింది అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్న పెంచలయ్య, నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె రాధాకృష్ణ, నగర కార్యవర్గ సభ్యులు ఎన్‌డిరవి,ఎన్ శివ, కే వై రాజా, రత్నమ్మ, రామకృష్ణ, సిహెచ్ శివ,డి.రామచంద్రయ్య, గోవింద స్వామి, పద్మావతిపురంశాఖా కార్యదర్శి లక్ష్మి, మునీశ్వర్, శ్రీనివాస్, ఏపీ బాల, పూర్ణ,వెంకటేష్,విజయ,అలివేలమ్మహరిత,అఖిల,అల్లాబక్షు,బాధితులువెంకటేష్,సరస్వతి,మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

వార్డెన్‌గా సాల్మన్ రాజ్ బాధ్యతలు

విశాలాంధ్ర- బుచ్చినాయుడుకండ్రిగ : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు హాస్టల్ ఎక్కడ.. దళిత హాస్టల్లో దయనీస్థితి పట్టించుకునే నాధుడే లేడా వార్తా కథనం శుక్రవారం జాతీయ దినపత్రిక విశా లాంధ్రలో వెలువడింది. బాలుర వసతి గృహం వార్డెన్‌గా సాల్మన్‌రాజ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు ఈయన సూళ్లూరు పేట వసతి గృహంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై బిఎన్ కండ్రిగ మండలంకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమస్య లతో నాకు స్వాగతం కలిగింది. ఈ వస్తే గృహంలో ఉన్న ప్రతి సమ స్యను పరిష్కరించుటకు కృషి చేస్తానన్నారు విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యతగా వ్యవహరి స్తానన్నారు మండ లంలోని దళితు విద్యార్థులు వసతిగృహంలో ప్రవేశానికి దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయన్నారు.

తెలుగుగంగ కాలవలో మృతదేహం వెలికితీత

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం రాజగోపాలపురం గ్రామానికి సమీపంలో తెలుగు గంగ కాలవలో కొట్టుకుపోతున్న గుర్తుతెలి యని మృతదేహన్ని స్థానిక పోలీస్ సిబ్బంది వెలికి తీశారు. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా రాజగోపాలపురం తెలుగు గంగ కాలవ వంతెన వద్ద కొట్టుకుపోతున్న గుర్తు తెలియని మృతదే హం శుక్రవారం ఉదయం స్థానికులు గుర్తించారు.వీఆర్వో ద్వారా సమాచారం అందుకున్న ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బృందం సంఘటన స్థలానికి చేరుకున్నారు.గంగ నీటిలో కొట్టుకు పోతున్న మృతదేహాన్ని పోలీస్ సిబ్బంది వెలికి తీశారు.వెలికి తీసిన గుర్తు తెలియని పురుషుని మృతదేహం వయసు 45నుంచి 50 సంవత్సరాలలోపు ఉంటుందన్నారు.గంగనీటిలో పడి కనీసం వారం రోజులు అయినందువల్ల మృతదేహం గుర్తుపట్టలేని విధంగా ఉందన్నారు.బ్లూ కలర్ ప్యాంటు ధరించి వక్క సిమెంట్ రంగు కలిగిన షర్టు ధరించియున్నారు.దీంతోపాటు జంజం కూడా వేసుకొని ఉన్నట్టు ఈ సందర్భంగా స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి చెప్పారు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామన్నారు.

దొరస్వామి మృతికి సంతాపం

రూ.5 వేలు ఆర్థిక సాయం అందించిన పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : రామచంద్రాపురం మండలం, కుప్పం బాదూరు పంచాయితీ, వడ్డికాల్వ ఏ ఏ డబ్ల్యూ గ్రామానికి చెందిన దొరస్వామి ఆకస్మికంగా మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గారి సతీమణి పులివర్తిసుధారెడ్డి ఆయనమృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిప్రగాఢసంతాపంతెలిపారు. దొరస్వామి సతీమణి బాలమ్మకుధైర్యంచెప్పిఓదార్చారు.రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు.

ఆటో డ్రైవరు మృతి

విశాలాంధ్ర-తొట్టంబేడు: అతి చిన్న వయసులోనే ఆటో డ్రైవరు మృతి చెందిన సంఘటన తొట్టంబేడు మండలం శివనాధపురం సమీపంలోని రాజీవ్‌నగర్‌లో శుక్రవారం జరిగింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. రాజీవ్ నగర్ కు చెందిన కె. సుకుమార్ (37) రైల్వే స్టేషన్ దగ్గర ఆటో నడుపుతూ జీవించేవాడు. గురువారం సాయంత్రం ఆటో నడుపుతూ ఉండగా వాంతులు అవుతున్నాయని ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మళ్లీ ఇంటికి వెళ్ళాడు. ఇంటికి వెళ్లిన ఒక గంట తర్వాత మళ్లీ వాంతులు అవుతున్నాయని శ్రీకాళహస్తి పట్టణం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పరిస్థితి విష మంగా ఉందని డాక్టర్ మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రికి తీసుకువెళ్లాలని చెప్పడంతో ఆసుపత్రికి తీసుకువెళ్లే మద్య మార్గంలోనే మృతి చెందాడు. మృతుడుకి భార్య లలిత, కుమారులు చరణ్, చెర్రీ ఉన్నారు. చిన్న పిల్లల కావడంతో వారి ఆలన పాలన చూసేది ఎవరని గ్రామస్తులు కంట తడి పెట్టారు. ఆ నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చదువుతోనే అభివృద్ధి ... విద్యతోనే ఉన్నత స్థితికి

- ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, విద్యతోనే ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకోవచ్చునని ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య తెలిపారు. మండలంలోని తొండమనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణముత్యాలు అభినందన సభను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే చదివి అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల ఖ్యాతిని జిల్లా స్థాయిలో నిలుపుచున్నారని తెలిపారు. నాడు ఇదే పాఠశాలలో తండ్రి ఉత్తమ మార్కులు సాధించగా, నేడు తనయ ధ్రువీతారెడ్డి 589 మార్కులతో జిల్లా స్థాయిలోనే ఉత్తమ ర్యాంక్ సాధించి పాఠశాలకు వన్నెతె చ్చారని అభినందించారు. ఉపాధ్యాయుల సమిష్టి కృషి, ప్రత్యేక శ్రద్ధ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చుతున్నారని, పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే విషయాలు ప్రతిరోజు విద్యార్థులు గ్రహించి ఎప్పటికప్పుడు పునఃశ్చరణ చేసుకొని అత్యధిక మార్కులు సాధించాలని కోరారు. ప్రభుత్వం విద్య పట్ల కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ప్రతి విద్యార్థి పేదరికం నుండి ఉన్నత స్థాయి చేరుకోవాలని జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని కూడా రూపొందించి, విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, కుప్పయ్య, సుజాత, డేవిడ్, నాగముని, చెట్టి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ప్రదీప్ కుమార్, హేమలత, దేవి, ప్రియ, ప్రజాప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. అలాగే ఓరందురు వేదం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాజకుమారి గురునాథం ఆధ్వర్యంలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతల్లిదండ్రులు,పాఠశాలకమిటీఅభివృద్ధి సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాయులింగేశ్వరుని సేవలో ఎన్‌సీఆర్‌సీ జాతీయఅధ్యక్షులు నాగేశ్వరరావు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన వాయులింగేశ్వరుని శుక్రవారం జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను జాతీయ అధ్యక్షులు ఎంవీఎల్ నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. స్థానిక జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ప్రతినిధులు వీరికి దక్షిణ గోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ వియోగదారుల హక్కుల కమిషను ప్రతినిధులు డాక్టర్ కే సీ కుసుమకుమారి, కోటేశ్వరబాబు, కలవగుంట భరత్ రెడ్డి, వెంకటేష్, వేణుగోపాల్ రెడ్డి, బాలాజీ రెడ్డి శంకర్, సుజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి : ఎస్సై



విశాలాంధ్ర - చిట్టమూరు : మండలంలోని మల్లాం సివిఎస్ఆర్ జూనియర్ కళాశా లలోని విద్యార్థులకు చిట్టమూరు సబ్ ఇన్స్పెక్టర్ గోపి పలు సూచనలు సలహాలు అందించారు ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఇటు అధ్యాపకులకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఆయన అన్నారు.శుక్రవారం సివిఎస్ఆర్ జూనియర్ కళాశాల ఆవరణంలో విద్యార్థులతో కలిసి కళాశాల ప్రిన్సిపాల్ బాబు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై గోపి మాట్లా డుతూ విద్యార్థుల తల్లి దండ్రులు ఎన్నో కష్టనష్టాలను చూసి తమ బిడ్డలను బాగా చది వించుకొని గౌరవప్రదమైన ఉద్యో గాల్లో చూడాలన్న ఉద్దేశంతో తల్లిదండ్రులు విద్యార్థులను కళాశాలకు పంపించడం జరుగుతుందని కళాశాలలో ఒకరు ఇద్దరు విద్యార్థులు వలన లేనిపోని చెడు అలవాట్లు అలవర్చుకొని ర్యాగింగ్ చేయడం చెడు అలవాటులకు బానిసలు అవ్వడం వలన విద్యార్థులకే కాక కళాశాల కూడా చెడ్డ పేరని అలాంటి అలాంటి వారు ఎవరైనా ఉంటే వెంటనే పోలీసులకు తెలియజే యాలని అట వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎలాంటి చెడ్డ అలవాట్లు అలవర్చుకోకుండా పట్టుదలతో విద్యార్థుల్లో పోటీ తత్వం పెంచుకొని చదు వు మీద శ్రద్ధ చూపిన ట్లయితే రానున్న రోజు లలో ఆ విద్యార్థినీ,విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు ఏర్పడతాయని ప్రతి విద్యార్థినీ,విద్యార్థి పట్టుదలతో ముందుకు సాగాలని ఎస్ఐ గోపి అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్లుఅధ్యాపకులుసురేష్,నాగార్జున,చంద్ర, సాయి,సురేంద్ర, గోపాల్, వినోద్,చంద్ర ఉన్నారు.

గ్రేట్ ప్లేస్ టు వర్క్' అవార్డును గెలుచుకున్న అమర

విశాలాంధ్ర - రేణిగుంట : అమర రాజా పరిశ్రమ ఉద్యో గులకు సానుకూలమైన పని వాతావరణాన్ని అందించ డంలో ఘనత సాధించి ందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఆటోమోటివ్ ఇండస్ట్రియల్ బ్యాటరీస్, ఏ.ఆర్.బి.ఎల్., గౌరినేని హర్షవర్ధన్ తెలిపారు. భారతదేశంలోని ప్రముఖ పారిశ్రామిక మరియు ఆటోమోటివ్ బ్యాటరీల తయారీ సంస్థ అమర రాజా బ్యాటరీస్ లిమిటెడ్, 2023లో ఉద్యో గులు పనిచేయడానికి ఉత్తమమైన కంపెనీగా ప్రతిష్టాత్మకమైన గుర్తింపును పొందినట్లు వెల్లడిం చిందని శుక్రవారం యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. 'ది గ్రేట్ ప్లేస్ టు వర్క్' నిర్వహించిన అధ్యయనం ప్రకారం, భారతదేశంలో పని చేయడానికి ప్రసిద్ధి చెందిన ఉత్తమ కంపెనీల జాబితాలో (2023) కంపెనీ అత్యంత ఆకర్షణీయమైన రీతిలో 55 వ ర్యాంక్ సాధించిందన్నారు. గౌరినేని హర్షవర్ధన్ మాట్లాడుతూ తమ విజయానికి తమ ఉద్యోగులే చోదక శక్తి అనే నమ్మకంతో అమర రాజా బ్యాటరీస్ పునాది నిర్మించబడిందని అన్నారు. సంస్థలోని ప్రతి వ్యక్తి వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి శక్తినిచ్చే మరియు స్ఫూర్తినిచ్చే సంస్కృతిని అందిం చడానికి తాము ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తామన్నారు. తాము అందుకున్న ఈ సర్టిఫికేషన్ మరి యు ర్యాంకింగ్ తమ ఉద్యోగులు నేర్చుకోవడానికి మరియు ఎదగడానికి అంతులేని అవకాశాలను సృష్టించాలనే తమ అచంచలమైన నిబద్ధతకు నిదర్శనం" అని అన్నారు. జైకృష్ణ .బి, ప్రెసిడెంట్ - గ్రూప్ హెచ్‌ఆర్, అమర రాజా గ్రూప్స్ స్పందిస్తూ "అమర రాజా బ్యాటరీస్ అన్ని స్థాయిల ఉద్యోగు లకు వృద్ధి, ఆవిష్కరణల వాతావరణాన్ని పెంపొందించడాన్ని విశ్వసిస్తుందన్నారు. ఈ అవార్డును ప్రముఖ వ్యక్తులతో కూడిన బృందం అందుకుందిబీ ఈ బృందంలో అమర రాజా గ్రూప్ ప్రెసిడెంట్-హెచ్‌ఆర్, జైకృష్ణ.బి, ఏ. ఆర్.బి.ఎల్. చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్, సి. నరసిం హులునా యుడు, ఏ.ఆర్.బి.ఎల్. న్యూఎనర్జీబిజినెస్, బిజినెస్ హెచ్.ఆర్. హెడ్, వి.వి.ఎస్. శ్రీధర్, అమ రాన్ నేషనల్ సేల్స్ హెడ్ , మనీష్ తులి, ఏ.ఆర్.బి.ఎల్. బిజినెస్ హెచ్.ఆర్. హెడ్, ఆటో ఇండస్ట్రి యల్ బ్యాటరీస్, రామమూర్తి మరియు ఏ. వి.వి. హెచ్.ఆర్. జె. శేఖర్ వున్నారు. అమర రాజా బ్యాటరీస్ లిమిటెడ్ ఈ విశేషమైన గుర్తింపు పట్ల సంతోషం గా ఉంది మరియు తమ ఉద్యోగుల శ్రేయస్సు మరియు సంతృప్తిని నిరంతరం మెరుగుపరచడానికి కట్టుబడి ఉందని అన్నారు. తమ ప్రయత్నాలను గుర్తించి, తమకు ఈ ప్రతిష్టాత్మకమైన గౌరవాన్ని అందించినందుకు 'ది గ్రేట్ ప్లేస్ టు వర్క్' ఇన్‌స్టిట్యూట్‌కి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తుందని తెలిపారు.

19 నుంచి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు

- ప్రిన్సిపాల్ డా. రాజశేఖర్



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ,పి.జి.కళాశాలలో 2023-2024 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు ఈ నెల 19 వ తేది నుండి ప్రారంభమ వుతాయని ప్రిన్సిపాల్ డా. రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలి పారు. జాతీయ విద్యా విధానం 2020 ను అనుసరించి ఈ విద్యా సంవత్సరంకళాశాలలో బి.ఏ (చరిత్ర), బి.కామ్. (కం ప్యూటర్స్) , బి. యస్సీలో ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్, మైక్రో బయాలజీ సింగిల్ సబ్జెక్టులు మేజరుగా కల్గిన మూడు సంవత్స రాల డిగ్రీ కోర్సులు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాభో ధన, మల్టీ డిసిప్లినరి సబ్జెక్ట్, స్కిల్ డెవలప్మెంట్ , స్కిల్ ఎన్హాన్మెంట్, లైఫ్ స్కిల్ కోర్సులు ప్రతి విద్యార్థిని తప్పక చదివే సబ్జెక్టుగా ఉంటాయన్నారు. కళాశాలలో ప్రవేశం పొందుటకు విద్యార్థినులు ఇంటర్మీ డీయట్ తప్పక ఉత్తీర్ణత పొందిన వారై ఉండాలని చెప్పారు. ఏపి ఓఏ ఎండిసి -2023-24 వెబ్సై ట్ ద్వారా రిజిస్టర్ చేసుకుని తద్వారా కళాశాలలో ప్రవేశము పొంద వచ్చునని లేదా నేరుగా కళా శాల కార్యాలయాన్ని సంప్రదించి రిజిస్టర్ చేసుకోవచ్చని చెప్పారు. అందుకు గాను కళాశాలలోని 9441964145, 9248852999, 9491312865 ఫోన్ నంబర్ లతో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ డా. రాజశేఖర్ తెలిపారు.

అయ్యో...! ఎంత పని చేశావమ్మా

- ఇద్దరు బిడ్డలను చంపి తల్లి ఆత్మహత్య
- శ్రీకాళహస్తిలో దారుణం

విశాలాంధ్ర-తొట్టంబేడు : వారి కులాలు వేరు. ఊర్లు వేరు. మనసులు కలిశాయి. ఎన్నో ఆశలతో పెళ్లి చేసుకున్నారు. అందుకు జ్ఞాపకంగా ఇద్దరు చిన్నారులు జన్మించారు. పేద కుటుంబం అయినా ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. అలాంటి కుటుంబంలో భర్త వివాహేతర సంబంధం చిచ్చు రేపింది. ఇదే ఓ తల్లి, ఇద్దరు పిల్లల ప్రాణాలు బలిగొంది. ఈ విషాదకర సంఘటన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణ శివారులో తొట్టంబేడు మండల పరిధిలో గల ఈదులగుంట కాలనీలో శుక్రవారం వేకువ జామున జరి గింది. స్థానికుల కథనం మేరకు ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. సత్యసాయి జిల్లా కొత్తచెరువుకు చెందిన రామాంజులు కుమార్తె శివమ్మ అలియాస్ శివలక్ష్మి(24) బతుకు దెరువు కోసం తిరుపతి వచ్చింది. శ్రీకాళహస్తి పట్టణ శివారులో గల ఈదులగుంట నివాసం ఉన్న బుజ్జయ్య కుమారుదు శివయ్య ఆటో నడుపుతూ జీవనం చేస్తుంటాడు. శివయ్య సోదరిని రేణిగుంటలో ఓవ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. ఇదిలా ఉండగా బతుకుదెరువు కోసం తిరుపతికి వచ్చిన శివమ్మకు ఆటో డ్రైవరు శివయ్యతో ఐదేళ్ల కిందట తిరుపతిలో జరిగిన ఓ పెళ్లి వేడుకలో పరిచయం అయింది. ఈ పరిచయం ప్రేమగా మారి ంది. ఇలా వీర ద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. శివమ్మ గిరిజన కులానికి చెందినది కాగా... శివయ్య దాసరి కులానికి చెందిన వాడు. వీరిద్దరూ ఈదులగుంటలో నివాసం ఉంటున్నారు. ఈదంపతులకు రోహిత్ (3), దేవాన్ష్ (10నెలలు) అనే ఇద్దరు సంతానం. శివయ్య ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిం చేవాడు. శివమ్మ కూడా కుటుంబ పోషణకు తనవంతు సహకారం అందిచేంది. ఈ దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. అయితే ఇటీవల కాలంలో ఈ దంపతుల మధ్య వివాహేతర సంబంధం అనే అనుమానం ఎక్కువైంది. ఈ కారణంగానే శివమ్మ ఇటీవల భర్త శివయ్య అలిగి పుట్టింటికి వెళ్లింది. పంచా యితీ కూడా జరిగింది. తన వద్దకు రాక పోతే శివమ్మ చెల్లెలును పెళ్లి చేసుకుంటానని శివయ్య బెదిరిం చాడు. పంచాయితీ తరువాత శివమ్మ ఇటీవలనే తన భర్త శివయ్య దగ్గరకు మళ్లీ వచ్చింది. గురువారం రాత్రి భార్య, భర్తల మధ్య వివాహేతర సంబంధం గురించి వాగ్వాదం జరిగింది. వివాహేతర సంబంధం గురించి భర్త శివయ్యను శివమ్మ నిలదీసింది. ఆగ్రహానికి గురైన శివయ్య తన భార్య శివమ్మను చితకబా దాడు. దీంతో వివాదం మరింత పెరిగింది. శుక్రవారం ఉదయం మళ్లీ భార్య, భర్తల మధ్య వివాదం జరిగింది. ఆ తరువాత శివయ్య మందుల కోసం బయటకు వచ్చాడు. ఈ సమయంలో శివమ్మ తన ఇద్దరు పిల్లలు రోహిత్, దేవాన్ష్‌ను ఉరి వేసి చంపింది. ఆ తరువాత తాను కూడా ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కొద్ది సేపటి తరువాత చుట్టు పక్కల వారు గమనించి చూడగా శివ మ్మ, ఆమె పిల్లలు రోహిత్, దేవాన్ష్ విగతజీవులై కనిపించారు. ఈ విషయం భర్త శివయ్యకు చెప్పారు. వీరిని ఓ ప్రైవే టు ఆస్పత్రికి తీసుకెళ్లి పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ విష యం తెలుసుకున్న శ్రీకాళహస్తి డీయస్పీ భీమారావు, శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ మల్లికార్జున, ఎస్ఐ మహేష్‌బాబు సంఘటనా స్థలాన్నిపరిశీలించారు. శివమ్మ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమో దుచేశారు.శివయ్యను అదుపులోకి తీసుకున్నారు. మృతిచెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళ హస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటన ఈదులగుంట ప్రాంతంలో విషాదం నింపింది.